క్లుప్తంగా

ఆరుగురిపై కేసు నమోదు



శాయంపేట : మండలంలో రోడ్లపై జులాయిగా తిరుగుతున్న ఆరుగురిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ శనివారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన శివరాత్రి శివరాం, గోవింద్ సృజన్, భోగి అవినాష్, మాస్కుల రాజ్‌కుమార్, మారెపల్లి కార్తిక్, ఉప్పు విష్ణు స్థానిక జీవన్‌నగర్ కూడలి వద్ద శుక్రవారం అర్ధరాత్రి మద్యం సేవించి ద్విచక్రవాహనాల హారన్లు మోగిస్తూ న్యూసెన్స్ చేస్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రెండు ద్విచక్ర వాహనాలతో పాటు ఆరుగురు వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి సదరు వ్యక్తులపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ కూడలిలో యువకులు గుంపులుగా చేరి రోడ్డుపై వెళ్లే వారికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

పాడి, ఈటలకు బుద్ధి చెప్పాలి

కమలాపూర్: ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికైనప్పటి నుంచి నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రతీ ఎన్నికల్లో నన్ను చంపుకుంటారో, సాదుకుంటారో మీ ఇష్టం అంటూ భారీ డైలాగులతో సినీనటులను మించిపోతున్నారని విమర్శించారు. ఇరువురు నాయకులకు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ తౌటం రవీందర్, హుజూరాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేశిని అయిలయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి విష్ణుదాసు వంశీధర్‌రావు, వాణిజ్యసెల్ మండల అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

బియ్యం అందజేత



శాయంపేట : మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మాచర్ల సాంబయ్య పెద్ద కుమారుడు మాచర్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఎంపీటీసీ, ఉపసర్పంచ్ దైనంపల్లి జమునసుమన్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా క్వింటాల్ బియ్యాన్ని అందించారు. ఆయన వెంట నాయకులు గాజె రాజేందర్, కోల కిషన్, ఇమ్మిడిశెట్టి శ్రీనివాస్, ఎండి రాజ్‌మహ్మద్, శ్రీరామోజు ప్రదీప్‌కుమార్, తట్ల సాయి ఉన్నారు.

సభకు తరలిన నాయకులు



దామెర: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన విశ్వరూప మహాసభకు మండలంలోని మాదిగ, ఉపకులాల వర్గాలతో పాటు బీజేపీ నాయకులు తరలివెళ్లారు. ఊరుగొండ ఉపసర్పంచ్ జన్ను విద్యాసాగర్, నాయకులు నల్ల రాము, జన్ను సాంబయ్య, అక్కెళ్ల ప్రశాంత్, జన్ను సదయ్య, జన్ను రమేష్, అక్కెళ్ల శ్రీకాంత్, జన్ను వినయ్, జన్ను అరుణ్, పులుకుర్తి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవిందు రవి, రాష్ట్ర నాయకుడు జిల్లెల్ల మురళి తరలివెళ్లారు.

290 కిలోల నల్లబెల్లం పట్టివేత

రామన్నపేట: టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 290కిలోల నల్లబెల్లం, 10కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. వాటి విలువ రూ.24,200 ఉంటుందని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మంచ్యా తండాకు చెందిన భూక్య చంటి బెల్లం, పటికను మద్యం తయారీకి విక్రయించాడు. మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడు మోరీల సమీపంలో నడుస్తున్న రైలులో నుంచి ఆ సామగ్రిని విసిరేసి, వాటిని మార్చడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో నిందితుడితో పాటు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పిల్లల ఇష్టాలను గుర్తించాలి

ఖిలా వరంగల్: పిల్లల ఇష్టాలను తల్లిదండ్రులు గుర్తించి ఇష్టమైన రంగంలో వారు రాణించేందుకు దోహదపడాలని ట్రస్మా జిల్లా ప్రతినిధి, వందన హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆడెపు శ్యాం సుందర్ సూచించారు. ప్రకృతిలో లభించే పలు రకాల పండ్ల విశిష్టతపై చిన్నారులకు అవగాహన కల్పించేందుకు ఫ్రూట్స్ డేను ఉపాధ్యాయులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వరంగల్ శివనగర్‌లోని వందన హైస్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ విజయకుమారి ఆధ్వర్యంలో ఫ్రూట్స్ డేను శనివారం నిర్వహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో మాస శివరాత్రి పూజలు



రుద్రహోమం నిర్వహిస్తున్న అర్చకులు



ఒగ్గు కథ చెబుతున్న పూజారులు

ఐనవోలు: మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమంతో పాటు స్వామివారికి కల్యాణం జరిపించారు. అలాగే ఒగ్గు పూజారులచే పట్నం వేశారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, పాడిపంటలు పండాలని దేవున్ని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకుడు ఐనవోలు మధుకర్‌శర్మ, వేద పండితుడు విక్రాంత్ వినాయక్‌జోషి, అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్యశిబిరం

ధర్మసాగర్: మండలంలోని సాయిపేట గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్ సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలను అందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల వారు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ నెల గ్రామంలో క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ మామిడి రవీందర్, ఉప సర్పంచ్ మారగోని రాజు, రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్లు కిషన్‌రావు, మదన్ మోహన్‌రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, అనిల్, కేశోజు రమేష్, పోశాలు, గ్రామస్తులు కేశోజు రమేష్, ఎంఏ రహీం, మేకల రమేష్ పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



కండువాలు కప్పుతున్న ధర్మారెడ్డి

పరకాల: మండలంలోని వెల్లంపల్లి, మల్లక్‌పేట, వెంకటాపూర్ గ్రామానికి చెందిన బీఎస్పీ, కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు కార్యకర్తలు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారితోపాటు పట్టణంలోని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ జిల్లెల రజనీకాంత్‌తో పాటు మైనార్టీ యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కాంగ్రెస్‌లో చేరిన యువకులు



వేలేరు : కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

వేలేరు : మండలంలోని పీచర గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర కండువా కప్పి సదరంగా ఆహ్వానించారు.

శాయంపేట : మండల కేంద్రంతో పాటు పెద్దకోడెపాకకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు కండువా కప్పి ఆహ్వానించారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

హన్మకొండ: జాతీయ విద్యా దినోత్సవాన్ని, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని హనుమకొండ హనుమాన్‌నగర్ –1వ వాసులు శనివారం జరుపుకున్నారు. అబుల్ కలాం చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, కాలనీవాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 10ఏళ్లు జైలుశిక్ష అనుభవించారని తెలిపారు. విద్య ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించి విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన సందర్భంగా ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మొట్ల మనోహర్, శ్రీనివాస్, కుమార్‌రెడ్డి, చిర్ర శ్రవణ్, రాజ్‌కుమార్, వెంకటేష్, మోహన్, రాజేందర్, సాయి, మనోజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ధర్మగుణం కలిగి ఉండాలి

హన్మకొండ కల్చరల్: ప్రతీఒక్కరు ధర్మగుణం కలిగి ఉండాలని దత్తపీఠ ఉత్తరాధిపతి దత్త విజయానంద తీర్థస్వామిజీ ఉద్బోధించారు. దీపావళి వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం ములుగురోడ్డులోని వరద దత్తక్షేత్రంలో స్వామిజీ ఆధ్వర్యంలో వేద పండితులు విశేష పూజలు, వెయ్యిమంది భక్తులతో సామూహిక అనఘాష్టమి వ్రతం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాల వితరణ చేశారు. కార్యక్రమంలో దత్తక్షేత్రం ట్రస్ట్ సభ్యులు వైవీ.వామన్‌రావు, శివరామకృష్ణ ప్రసాద్, వెంకటేశ్వర్లు, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ శార్వాణి, శివకుమార్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 10గంటలకు సూక్తయాగం, సాయంత్రం 6గంటలకు ధనలక్ష్మిపూజ జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.



అనఘాష్టమి వ్రతం నిర్వహిస్తున్న వేదపండితులు

పాఠశాలలో బాలల దినోత్సవం



మొక్కలు నాటుతున్న నిట్ ఎన్‌ఎస్‌ఎస్ కేడెట్లు

విద్యారణ్యపురి: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని సుబేదారి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం పలు రకాల పోటీలు నిర్వహించారు. డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసచార్య, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ అజీమ్ ప్రకాశ్‌కొడాలి ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుంచి మూడవ తరగతి వరకు విద్యార్థులకు బొమ్మలు గీయడం, పదవినోదం, ఆపై తరగతుల విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో వరంగల్ నిట్ జాతీయ సేవాపథకం (ఎన్‌ఎస్‌ఎస్) విభాగం కేడెట్లు మొక్కలు నాటారు.

ముదిరాజ్‌లను బీసీ ఏ లో చేర్చడం దారుణం

కాజీపేట అర్బన్: కామారెడ్డి బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించి బీసీ డీ గ్రూపులో ఉన్న ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చుతామని ప్రకటించడం దారుణమని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాక ఓంప్రకాష్ అన్నారు. ఈమేరకు హనుమకొండ ఏకశిల పార్కులోని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. రేవంత్‌రెడ్డి తన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని సూచించారు. లేకుంటే సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. క్రాంతికుమార్, రవీందర్, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా..



శాయంపేట: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి



అజాంనగర్‌లో ఓటర్లతో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

- బీజేపీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: అమ్ముడుపోయే నాయకులను నమ్మకండని, ఒక సారి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఆదరిస్తే నిజాయితీగా ఏలాంటి అవినీతి లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీజేపీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని టీటూ క్వార్టర్స్‌లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ఇంటి ముందుకు వచ్చానని, ఓట్లేసీ ఆశీర్వదిస్తే రుణపడి ఉంటానన్నారు. సింగరేణి కార్మికులకు ఇన్‌కం టాక్స్‌లో కట్ అయిన డబ్బులని తిరిగి ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి ఇంజనీరింగ్, మైనింగ్ కళాశాలతో పాటు రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, రైల్వే కనెక్టివిటీని తెప్పిస్తామని కీర్తిరెడ్డి హామీచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ కంబాల రాజయ్య, భూపాలపల్లి అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు కోరె సుధాకర్, నాయకులు ఊరటి మునిందర్, జోగుల కుమార్, బోరం రాజయ్య, సాయికుమార్, అల్లం కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో..

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భూపాలపల్లి మండలంలోని అజాంనగర్, రాంపూర్ గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు విష్ణు ఆధ్వర్యంలో గడపడగపకు బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఆయా గ్రామాల్లో పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్ ఉన్నారు.

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన మురారి పవన్, వేములపల్లి భరత్, దాసరి నరేష్, జాలిగె శ్రావణ్, పిట్టల వెంకటేష్, ముల్కనూరి మోహన్, సాదు రవి శనివారం బీజేపీలో చేరారు. వారికి భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, అసెంబ్లీ కోకన్వీనర్ తాటికొండ రవికిరణ్, మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ ఉన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి

ఆత్మకూరు: ప్రజలకు న్యాయం చేయలేని కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉండి బీఆర్‌ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమి అన్నారు. ప్రజలు ఆలోచించి బీఆర్‌ఎస్‌కు ఓట్లతో బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మందా అయిలయ్య, వంగాల సమ్మిరెడ్డి, ఎంపీటీసీ బయ్య రమరాజు, మండల అధ్యక్షుడు సదానందం, ప్రధానకార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, రాజు, కార్యదర్శి పైడి, బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, కిసాన్‌సెల్ కన్వీనర్ బుచ్చిరెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బీజేపీలో పలువురు చేరగా ఆయన ఆహ్వానించారు.

బీఆర్‌ఎస్‌ను గద్దె దించాలి

నడికూడ: రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగిస్తున్న బీఆర్‌ఎస్‌ను గద్దె దించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బీఆర్‌ఎస్ నేతలు మళ్లీ ఓట్లు అడగడం సిగ్గుచేటన్నారు. మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ రవీందర్, కోటి, దివాకర్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సేవ.. విశ్వ మానవ సేవ

దేశాయిపేట: దివ్యాంగులకు సేవ చేస్తే విశ్వంలోని మానవులకు సేవ చేసినట్లే అని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ నిర్వాహకురాలు డాక్టర్ అనితారెడ్డి అన్నారు. ఆటోనగర్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల విద్యార్థులకు దీపావళి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు పిండి వంటలు, స్పెషల్ భోజనం పెట్టేందుకు కావాల్సిన సామగ్రి, పండ్లు, స్వీట్లను పాఠశాల నిర్వాహకులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతలు అంధ విద్యార్థులకు చేయూతనందించాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీలత, మణికంఠ, పిల్లలు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో దీపావళి వేడుకలు

రామన్నపేట / మామునూరు: నాయుడు పెట్రోల్ బంక్ సమీప కాలనీలోని సాయి వృద్ధాశ్రమంలో రామన్నపేటకు చెందిన డాక్టర్ రాజేంద్రప్రసాద్, భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు కాకర వత్తులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. నిర్వాహకులు శ్రవణ్, మోహన్, శ్రీనివాస్, లావణ్య, బిందు పాల్గొన్నారు.

అంధులకు బాణసంచా పంపిణీ



బాణసంచా పంపిణీ చేస్తున్న రాము

వరంగల్ చౌరస్తా: హనుమకొండ అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో అంధులకు సింహాద్రి నరసింహ ఫైర్ వర్కర్స్ యజమాని తాటికొండ రాము.. బాణసంచాను ఉచితంగా పంపిణీ చేశారు. అంధుల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని ఉద్దేశంతో బాణసంచాను అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ అనితారెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీల మద్దతు

పరకాల : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి తమ మద్దతు తెలుపుతున్నట్లు పరకాల ఆర్‌ఎంపీ వైద్యులు వెల్లడించారు. ఈమేరకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో శనివారం సమావేశమైన ఆర్‌ఎంపీ వైద్యులు.. ఈ మేరకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

మాజీ న్యాయమూర్తికి సన్మానం



వరంగల్ లీగల్: హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సదస్సుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్ హాజరయ్యారు. అంతకుముందు ఆయనకు హనుమకొండ, వరంగల్‌కు చెందిన న్యాయవాదులు స్వాగతం పలికి సన్మానించారు. బార్ అధ్యక్షుడు ఆనంద్ మోహన్, సుధాకర్‌యాదవ్, చిల్ల రాజేంద్రప్రసాద్, రామనాథం, చిర్ర సాంబశివరాజు గౌడ్, పసునూటి రమేష్, కృష్ణస్వామి, పిల్లి కార్తీక్, దుగ్గి అచ్యుత్ కుమార్, అరుణ్, సాయిని నరేందర్, రాచర్ల ప్రవీణ్ పాల్గొన్నారు.